

సందినేని జనార్దన్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

## సందినేని కుటుంబానికి కంచర్ల పరామర్శ

రామగిరి, ఏప్రిల్ 7: బీఆర్‌ఎస్ నాయకుడు సందినేని జనార్దన్‌రావు ప్రథమ వర్ధంతిని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని జనార్దన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జనార్దన్‌రావు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, బొర్ర సుధాకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ కరీంపాషా, నాయకులు అభిమన్యు శ్రీనివాస్, నారబోయిన భిక్షం, బొజ్జ వెంకన్న, వంగాల సహదేవ్‌రెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ కనగల్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేశ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలి

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శేఖర్‌రెడ్డి

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 7 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి తెలిపారు. కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీపీ మెంబర్ రాజిరెడ్డి, ధర్వేశిపురం ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఏపీఎం సంకు హరి, జానకి, వసంత, విజయ పాల్గొన్నారు.





ప్రమాణ స్వీకారం చేస్తున్న బార్ అసోసియేషన్ కార్యవర్గం

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి

రామగిరి, ఏప్రిల్ 7: న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి అన్నారు. సోమవారం బార్ అసోసియేషన్ కొత్త కమిటీ ప్రమాణస్వీకారోత్సవం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా కట్ట అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నగేశ్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి జి.వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు గోలి అమరేందర్‌రెడ్డి, ఎన్ భీమార్జున్ రెడ్డి, మామిడి ప్రమీళ, మేడ మోహన్‌రెడ్డి, నాంపల్లి భాగ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మ



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కోడి సుష్మ

చండూరు,మార్చి 7: రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని చండూరు ఎఫ్ఎస్‌సీఎస్ చైర్‌పర్సన్, డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న అన్నారు. మండలంలోని కస్తాల గ్రామంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి జ్యోతిర్మయి, ఎంపీడీఓ బండారు యాదగిరి, డీటీ నిర్మలాదేవి, ఏఓ చంద్రిక, ఏఈఓ భార్గవి, సంఘం డైరెక్టర్లు కట్ట భిక్షం, మొగుదాల దశరథ, బానావత్ ఘూంసిరామ్, సంఘ కార్యదర్శి పాల్వాయి అమరేందర్‌రెడ్డి, కేంద్రం ఇన్‌చార్జి భూత రాజు ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ముల్కనూర్‌ను సందర్శించిన పీఏసీఎస్ సభ్యులు



ముల్కనూర్ సొసైటీ విత్తన శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న సభ్యులు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 7: హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార సంఘంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం నల్లగొండ జిల్లా గొల్లగూడ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు మాట్లాడుతూ ముల్కనూర్ సొసైటీ చేస్తున్న అభివృద్ధి, విత్తన శుద్ధి కేంద్రం, గ్యాస్ గోదాం, రైతులకు విత్తనాలు, ఫర్టిలైజర్ సరఫరా, రైతులకు కంటి పరీక్షలు, పత్తి మిల్లుతో పాటు ఇతర వ్యాపారలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ వ్యాపారల వల్ల ముల్కనూర్ పీఏసీఎస్ రూ.360 కోట్ల టర్నోవర్‌తో పాటు రూ.10 కోట్ల లాభాలు ఆర్జించినట్లు వెల్లడించారు. సందర్శించిన వారిలో గొల్లగూడ సొసైటీ వైస్ చైర్మన్ తవిట కృష్ణ, డైరెక్టర్లు దేప వెంకట్‌రెడ్డి, రుద్రాక్షి వెంకన్న, మందడి వెంకట్‌రెడ్డి, చింత ఎల్లయ్య, పిన్నపురెడ్డి జ్యోతీ నర్సిరెడ్డి, దోటి ఆంజయ్య, సిబ్బంది ఉన్నారు.

**IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT NALGONDA**
E.A.NO. 85 OF 2024 IN
E.P.NO.285 OF 2014
Between:
Siripolu Venkatapathi
...Petitioner/D.HR
And
Gundeboina Saidulu (Since died) Rep. by his Lrs and others
.. Respondents / J. DRs
To
Gundeboina GiriBabu, S/O Saidulu, Aged: Major, Occupation: Business, R/o. H.No.4-6-19, Akkachalma Street, Nalgonda.

**NOTICE**

Take notice that the above named petitioner filed above E.A. to condone the delay of 1837 days from 28-7-2019 to 7-8-2024 in filing the above petition to set aside the order dated 28-6-2019 dismissing the above Execution Petition for default and restore the EP to its original number for further hearing against you and others. The said case is stands posted to 1-5-2025 for your appearance before the above said court and you are hereby requested to appear before the court on 1-5-2025 at 10-30 a.m. either in person or through advocate. If you fail to appear before the said court on the above said date either in person or through advocate, the matter will be settled exparte.
Hence this notice.
//BY THE ORDER OF THE COURT//
**M.V.RAGHAVA RAO**
**A.YOGITA**
**SINGAM SRINIVAS**
ADVOCATES: NALGONDA

**IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT NALGONDA**
E.A.NO. 86 OF 2024 IN
E.P.NO.285 OF 2014
Between:
Siripolu Venkatapathi
..Petitioner/D.HR
And
Gundeboina Saidulu (Since died) Rep. by his Lrs and others
.. Respondents / J.DRs
To
Gundeboina GiriBabu, S/O Saidulu, Aged: Major, Occupation: Business, R/o. H.No.4-6-19, Akkachalma Street, Nalgonda.

**NOTICE**

Take notice that the above named petitioner filed above E.A. to set aside the order dated 28-6-2019 dismissing the above Execution Petition for default and restore the EP to its original number for further hearing against you and others. The said case is stands posted to 1-5-2025 for your appearance before the above said court and you are hereby requested to appear before the court on 1-5-2025 at 10-30 a.m. either in person or through advocate. If you fail to appear before the said court on the above said date either in person or through advocate, the matter will be settled exparte.
Hence this notice.
//BY THE ORDER OF THE COURT//
**M.V.RAGHAVA RAO**
**A.YOGITA**
**SINGAM SRINIVAS**
ADVOCATES: NALGONDA

## ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలి



ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి, ఏప్రిల్ 7 : ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. దేవరకొండ డివిజన్‌లో పౌష్టికాహారంపై మరోసారి సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్ఓ అశోక్‌రెడ్డి, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

### మే 12న బుద్ధవనానికి మిస్ వరల్డ్ పోటీదారులు

నీలగిరి : మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్నారని, వారికి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్‌లో పర్యాటక, రెవెన్యూ, పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరీమణులు బుద్ధ వనానికి వస్తున్నారని, వీరు సుమారు 3 గంటల పాటు విజయవిహార్, బుద్ధవనంలో గడుపుతారని చెప్పారు. వారి పర్యటనకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీఓలు రమణారెడ్డి, బుద్ధవనం అధికారి మధుసూదన్‌రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు.

### ఇండోర్ స్టేడియం ప్రధాన కార్యదర్శిగా రాజు



మర్రి రాజు

కట్టంగూర్, ఏప్రిల్ 7 : నకిరేకల్ ఇండోర్ స్టేడియం అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శిగా కట్టంగూర్‌కు చెందిన మర్రి రాజు ఎన్నికయ్యాడు. నాగులంచ వెంకటేశ్వరావు, నోముల గోవిందరాజు, కొండ యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం స్టేడియంలో జరిగిన కమిటీ సమావేశంలో రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తానని, స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

### నేడు బీసీ కులసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్7: పట్టణంలోని బీసీ భవన్‌లో మంగళవారం బీసీ కుల సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశానికి బీసీ కులసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

### గడ్డివాము దగ్ధం

వేములపల్లి, ఏప్రిల్ 7: మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన బయ్య సైదులుకు చెందిన గడ్డివాము సోమవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. సైదులు తన పశువుల మేత కోసం 8 ఎకరాల గడ్డిని కొనుగోలు చేసి పొలం వద్ద నిల్వ ఉంచాడు. ప్రమాదవశాత్తు గడ్డివాముకు నిప్పంటుకోవడంతో మంటలు చెలరేగాయి. కుటుంబ సభ్యులు, స్థానికుల గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా నీటిని తెచ్చి మంటలను అదుపు చేసినప్పటికీ అప్పటికే 90 శాతం గడ్డి కాలిపోయింది. గడ్డివాము కాలిపోవడంతో తనకు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

### ఇసుక లారీ పట్టివేత

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 7: ఇసుకను అనుమతి లేకుండా హైదరాబాదుకు తరలిస్తున్న లారీని మిర్యాలగూడ రూరల్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఏపీలోని బాపట్ల సమీపంలోని చినగంజాం నుంచి సన్న ఇసుకను లోడ్ చేసుకొని హైదరాబాద్‌కు తరలిస్తున్న లారీని పోలీసులు అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై కిష్టాపురం వద్ద ఆపి తనిఖీ చేశారు. డ్రైవర్ వద్ద అనుమతి పత్రాలు లేక పోవడంతో లారీని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సదరు లారీ నల్లగొండ పట్టణానికి చెందిన రాచకొండ నగేశ్ గౌడ్ దిగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

### అంగన్‌వాడీ భవనం ప్రారంభం

హాలియా : అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కాకునూరి నారాయణ, కుందూరు వెంకట్ రెడ్డి రావుల శ్రీనివాస్ యాదవ్, వెంపటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### వాహనదారులు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 7 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ సూచించారు. సోమవారం మండలంలోని శ్రీనివాస్ నగర్‌లో రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాజాతా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి వేగం ప్రమాదాలకు దారి తీస్తుందని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భోగవల్లి వెంకటరమణా చౌదరి పాల్గొన్నారు.

### నేటి నుంచి పోషణ్ పక్వాడ

తిరుమలగిరి(సాగర్)/మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 7: ఈ నెల 8 నుంచి 22 వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సీడీపీఓలు ఉదయ్‌శ్రీ, మమత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాలను సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు నాలుగు థీమ్‌లుగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. పోషకాహారంపై అవగాహన కల్పించాలని కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

చండూరు/మర్రిగూడ, మార్చి 7: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం చండూరు, మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓలు బండారు యాదగిరి, ఎంపీడీఓ జీసీ మునయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి నాంపల్లి శంకర్, నాయకులు భిక్షమయ్య, మల్లయ్య, సైదులు, నగేశ్, రాములు, భిక్షం, మర్రిగూడలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాయకులు సలివోజు రామలింగాచారి, లింగయ్య, నర్సింహ పాల్గొన్నారు.

### పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

చందంపేట : గ్రామపంచాయతీ కార్మికులకు అందాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చందంపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మల్లయ్య, బొజ్జనాయక్, ఇద్దయ్య పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవచ్చు

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు



మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, ఏప్రిల్ 7: ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. సోమవారం జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాకుడు డాక్టర్ మునీర్‌అహ్మద్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందక అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. శిబిరంలో 40 మంది పాల్గొని రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ కళాశాల అధినేత అనుముల మధుసూదన్‌రెడ్డి, ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు అహ్మద్, డాక్టర్ బాలాజీ, యాదగిరి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి సన్మానం



శ్రీపాల్‌రెడ్డిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రామగిరి, ఏప్రిల్ 7: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డిని నల్లగొండ జిల్లాకు చెందిన పీఆర్‌టీయూ నాయకులు సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పల్‌రెడ్డి యుగేంధర్‌రెడ్డి, నాయకులు మందా సైదులురావు, నిడమనూరు మండల ప్రధాన కార్యదర్శి మంత్రాల సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి ఇల్లు, స్థలం విరాళం



ఆస్తి పత్రాలను గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందిస్తున్న డ్వాబ్ ప్రధాన కార్యదర్శి చొక్కారావు

తిప్పర్తి, ఏప్రిల్7: తన పూర్వీకుల నుంచి వచ్చిన రూ. 6లక్షల విలువైన ఇల్లు, ఖాళీ స్థలాన్ని గ్రామ పంచాయతీకి విరాళంగా అందిస్తున్నట్లు ఏఐసీబీ ఉపాధ్యక్షుడు, డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు తెలిపారు. సోమవారం ఆస్తిపత్రాలను, ఇంటి తాళంచెవిని తిప్పర్తి మండలం వెంకటాద్రిపాలెం గ్రామ కార్యదర్శి ప్రసన్నలక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు పానుగోటి మంగమ్మ,వీరయ్యల జ్ఞాపకార్థం విరాళంగా అందించినట్లు చెప్పారు. ఈ స్థలంలో గ్రామ పంచాయతీకి గానీ, గ్రంథాలయానికి గానీ వాడుకోవాలని సూచించారు. గ్రామస్తులు ఎల్లయ్య, వెంకటేశ్వర్‌రావు, నర్సింహారావు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య స్నేహభావం పెంపొందించడమే లక్ష్యం



వివిధ వేషధారణలతో విద్యార్థులు

చిట్యాల, ఏప్రిల్ 7 : దేశంలో వివిధ సంస్కృతీ, సంప్రదాయాలు ఉన్న రాష్ట్రాలు, ప్రజల మధ్య పరస్పర అవగాహన కల్పించడం, వారి మధ్య స్నేహభావం పెంపొందించడమే ఏక్తా భారత్, శ్రేష్ఠ్ భారత్ లక్ష్యమని ఏపూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన ఏక్తా భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాల ప్రజల వేషధారణతో అలరించారు.

## బావిలో పడి మానసిక దివ్యాంగుడు మృతి

కట్టంగూర్, ఏప్రిల్ 7 : ప్రమాదవశాత్తు బావిలో పడి మానసిక దివ్యాంగుడు మృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని ఈదులూరు గ్రామంలో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పరడ గ్రామానికి చెందిన కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి (47) మానసిక దివ్యాంగుడు. అతడికి 25 సంవత్సరాల క్రితం వివాహం కాగా.. మూడేండ్లకే భార్య విడాకులు తీసుకొని వెళ్లిపోయింది. ఈ నెల 2న సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాసరెడ్డి రాత్రి వరకు తిరిగి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఈదులూరు గ్రామ శివారులో మారబోయిన కళమ్మ వ్యవసాయ బావిలో వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి అది శ్రీనివాస్‌రెడ్డిదిగా గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.రవీందర్ తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, ఏప్రిల్ 7 : సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.9,20,500ల చెక్కులను సోమవారం హాలియాలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలు అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఆవుల పురుషోత్తం, వర్రా వెంకట్‌రెడ్డి, రమేశ్, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, వడ్డె సతీశ్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, బీవీ రమణరాజు, అబ్దుల్ హలీం, అంజత్‌ఖాన్, సైదులు పాల్గొన్నారు.

నందికొండ : నాగార్జునసాగర్ హిల్‌కాలనీకి చెందిన సుగుణమ్మకు మంజూరైన రూ.42 వేల సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్సీ కోటిరెడ్డి అందించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమేశ్‌జీ, నాయకులు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర వెంకట్‌రెడ్డి, అంజద్‌ఖాన్, రాధికాబాయి, నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల్లోనే విక్రయించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, ఏప్రిల్ 7 : రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలను, సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పి.జ్ఞానప్రకాశ్‌రావు, వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, పీఏసీఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, ఏపీఎం సైదులు, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, నర్సింహ, మాజీ ఎంపీపీ వెంకటమ్మాసాగర్ పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాలు

- ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



మాటూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

త్రిపురారం, ఏప్రిల్ 7: రైతుల ధాన్యానికి మద్దతు ధర అందించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాటూరు, డొంక తండా, త్రిపురారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కంపసాగర్‌కు మంజూరైన బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల తప్పకుండా ఇక్కడే నిర్మిస్తారని, సూర్యాపేట జిల్లాకు మరో కళాశాల మంజూరవుతుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి, ఏపీఓ శ్యామల, ఏపీఎం అశోక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, బుడిమల్ల బుచ్చిరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బిట్టు రవికుమార్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి



అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

నీలగిరి, ఏప్రిల్7 : ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని నల్లగొండ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మధురానగర్ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖమైన జీవనానికి అలవాటు పడి అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భాగ్యరేఖ, ట్యూటర్స్ డాక్టర్ శ్వేత, మధులత, హెల్త్ ఎడ్యుకేటర్స్ స్వామి, నాగలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్సీ వాహన డ్రైవర్ మృతి



నర్సింహ (ఫైల్)

నిడమనూరు, ఏప్రిల్ 7 : గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వ్యక్తిగత వాహన డ్రైవర్ ఉప్పునూతల నర్సింహ(41) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల నర్సింహ మిర్యాలగూడలోని బాపూజీ నగర్ లో నివాసం ఉంటూ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వ్యక్తిగత వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం స్వగ్రామమైన ఎర్రబెల్లికి బైక్‌పై వచ్చిన ఆయన తిరిగి మిర్యాలగూడకు బయల్దేరాడు. వేంపాడు శివారులోని వెల్దుర్తి నరేందర్ ఆయిల్‌పామ్ తోట సమీపంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దాంతో తీవ్ర గాయాలపాలైన నర్సింహను స్థానికులు గమనించి 108 వాహనంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు నర్సింహ్మాకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేశ్ తెలిపారు.

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నర్సింహ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హైదరాబాద్ నుంచి హుటాహుటిన మిర్యాలగూడ ఏరియా దవాఖానకు చేరుకున్నారు. నర్సింహ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### వ్యక్తి ఆత్మహత్య

నందికొండ, ఏప్రిల్ 7 : ఆర్థిక ఇబ్బందులతో హిల్‌కాలనీకి చెందిన నెల్లం శ్రీనివాస్‌రావు (40) సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లం శ్రీనివాస్‌రావు డిండిలో ఇరిగేషన్‌శాఖలో పని చేస్తున్నాడు. కొంత కాలంగా ఆర్థిక, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య విజయశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శ్రీనివాస్‌రావుకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

### కొలతల్లో మోసానికి పాల్పడితే చర్యలు :డీటీ

మాల్, ఏప్రిల్ 7: పెట్రోల్ బంక్‌లలో కొలతల్లో మోసానికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. సోమవారం చింతపల్లి మండలం మాల్‌లోని పెట్రోల్ బంక్‌లను తనిఖీ చేశారు. ఇంధన పరిమాణంలో గందర గోళానికి తావివ్వద్దన్నారు. జాతీయ రహదారి బంక్‌లలో ఇంధనం తక్కువగా వస్తుందని ఫిర్యాదులు వస్తున్నాయని, పెట్రోల్, డీజిల్ కొలతల్లో లోపాలు లేకుండా చూడాలన్నారు. వాహనదారుల అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు.